

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# రివర్స్ టెండరింగ్ రద్దు

- ఇక పాత పద్ధతిలోనే టెండర్లు
- పోలవరం ఎడమ కాలువ పనులు తిరిగి ప్రారంభం
- నీటిసంఘాలకు త్వరలో ఎన్నికలు
- ఎక్సయిజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ, సెబ్ రద్దు
- పాస్‌పుస్తకాలపై జగన్ పేరు, బొమ్మ తొలగింపు
- సర్వేరాళ్లపైనా జగన్ ఫొటో తొలగింపు
- కొత్తగా 2,774 రేషన్ దుకాణాలు
- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు.
- తొలి ఈ-కేబినెట్ సమావేశం

2



## మంచీచెడు బేరీజు వేశాకే..!

### టీడీపీలో చేరికలపై సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- ఇతర పార్టీల నేతలు తొలుత పదవులకు రాజీనామా చేసి రావాలి
- నేతల వ్యక్తిత్వాన్ని బట్టి ఆచితూచి నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): ఆయా పార్టీల ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసినా.. నేతల వ్యక్తిత్వం ఆధారంగానే టీడీపీలో చేరికలు ఉంటాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయ పార్టీ నడపటం కూడా ప్రమాదమేనని వ్యాఖ్యానించారు. ఆ పార్టీలో ఇమడలేక ఎవరైనా తమవైపు వస్తుంటే పదవులకు, పార్టీకి రాజీనామా చేస్తేనే తీసుకుంటామని స్పష్టం చేశారు. వచ్చే వారి వ్యక్తిత్వం ఆధారంగానే టీడీపీలో చేర్చుకుంటామని, రాజకీయాల్లో విలువలు పాటించాలని పేర్కొన్నారు. కాగా, వైసీపీకి రాజీమానా చేసిన నేతలంతా టీడీపీలో చేరాలని యోచిస్తున్న తరుణంలో ఆచితూచి నిర్ణయం తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



## నేడు విశాఖకు మంత్రి లోకేష్

- సాక్షిపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి

6




## ఒకరోజు ముందుగా 31నే పింఛన్లు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక పింఛనుదారులకు చంద్రబాబు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లను ఆగస్టు 31నే (శనివారం) అందించనున్నట్టు పేర్కొంది. సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు అందజేయాలని సర్కారు నిర్ణయించింది. ఆదివారం నాడు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏ కారణంగానైనా ఈ నెల 31న పెంఛన్ అందుకోలేనివారికి సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది.

## సుదినం, శుభపరిణామం

### పోలవరానికి నిధులు కేటాయించిన కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

- 2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు నిధులు
- వాటిద్వారా లక్ష ఉద్యోగాల కల్పన
- త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ



3 లో

## రాష్ట్ర అభివృద్ధికి అండగా కేంద్రం

- పోలవరానికి రూ.12 వేల కోట్లు ఇచ్చేందుకు అంగీకారం
- రెండు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు ఓకే
- కొప్పర్తి, ఓర్వకల్లులో ఏర్పాటు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి

4

## చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవు

- కూటమి ప్రభుత్వంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది
- వినాయక పందిళ్లకు సింగిల్ విండో ద్వారా అనుమతులు
- మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

5 లో



## వైసీపీలో చేరలేదని బుగ్గన అనుచరుల భూకబ్జా



- మామిడి మొక్కలు పీకేసి ఆటోనగర్ పేరుతో బోర్డులు
- బుగ్గనతో మాట్లాడాలంటూ తహసీల్దారు బ్రోకర్ పనులు
- ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు

7

## రాష్ట్రంలో ఉత్పత్తయిన పత్తి మొత్తం కొనుగోలు చేయాలి

### కేంద్రానికి లేఖరాస్తామన్న మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత

- పత్తిలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల తొలగింపుతోనే అధిక ధర
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తేనే సెస్ మినహాయింపుపై నిర్ణయం
- పత్తి రైతులకు అండగా ఉంటామని మంత్రుల స్పష్టీకరణ



4 లో

చైతన్యరథం

# రివర్స్ టెండరింగ్ రద్దు



అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రాష్ట్ర మంత్రి వర్గం రద్దు చేసింది. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పోలవరం ఎడమకాల్వ పనుల పునరుద్ధరణకు కేబినెట్ అమోదం తెలిపింది. ఈ పనుల్లో ప్రస్తుత గుత్తేదారు సంస్థనే కొనసాగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి మొదటి ఈ - కేబినెట్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభు త్వం నిర్వహించిందన్నారు. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ-కేబినెట్ నిర్వహించిందన్నారు. కేబినెట్ నిర్ణయాలు:

- ఇక పాత పద్ధతిలోనే టెండర్లు
- పోలవరం ఎడమ కాలువ పనులు తిరిగి ప్రారంభం
- నీటిసంఘాలకు త్వరలో ఎన్నికలు
- ఎక్సయిజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ, సెబ్ రద్దు
- పాస్‌పుస్తకాలపై జగన్ పేరు, బొమ్మ తొలగింపు
- సర్వేరాళ్లపైనా జగన్ ఫొటో తొలగింపు
- కొత్తగా 2,774 రేషన్ దుకాణాలు
- రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు
- తొలి ఈ-కేబినెట్ సమావేశం



## సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు

సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా ప్రాజెక్టుల్లో ఆయకట్టు పరిధిని స్థిరీకరించి, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదంతెలిపింది.

## రివర్స్ టెండర్ విధానం రద్దు

2019లో గత ప్రభుత్వం లోపభూయిష్టంగా తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్‌కు సూచించారు. రివర్స్ టెండరింగ్ ప్రక్రియకు సంబంధించి జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు, అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలోని పనులను పిలువడం, ఖరారు చేయడం మరియు అప్పగించడం వంటి వాటిలో రివర్స్ టెండరింగ్‌కు బదులుగా సాంప్రదాయ టెండర్ ప్రక్రియను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణ

ప్రస్తుతమున్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ.1226.68 కోట్ల అంచనా వ్యయంతో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కాలువ ద్వారా విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది.తుంగభద్ర గేటుకొట్టుకుపోయిన సమస్యపై సమయస్ఫూర్తితో వ్యవహరించి, కర్ణాటక ప్రభుత్వం సమన్వయంతో 3 రోజుల్లోనే సమస్యను పరిష్కరించినందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించింది.

## ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ

ఎక్సైజ్‌శాఖ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2019కి ముందు ఎగ్జిక్యూటివ్, ఎన్‌ఫోర్స్‌మెంట్,డిస్టిలరీ వింగ్‌లు ఒకే అజమాయిషీలో ఉంటూ సమర్థవంతంగా పనిచేసేవి.2020 మే లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏర్పాటుతో ఎక్సైజ్ సిబ్బందికి, సెబ్‌కి మధ్య సమన్వయలోపం ఏర్పడింది. దీంతో అక్రమ మద్యం నియంత్రణ, నాన్-డ్యూటీ పెయిడ్ మద్యం మొదలైన నేరాల నియంత్రణపై పట్టు కోల్పోవడంతో 2019- 24 మధ్య కాలంలో ఎన్డీపీఎల్ నేరాల సంఖ్య 66శాతం పెరిగింది.దీంతో ఎక్సైజ్‌శాఖను పునర్వ్యవస్థీకరించి,సెబ్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది. గత ఎక్సైజ్ విధానంవల్ల రాష్ట్రానికి రూ.18,860కోట్లు నష్టం వాటిల్లిందని, సరైన నియం త్రణ లేని కారణంగా రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లిందని, అలాగే ప్రజల ఆరోగ్యాలు కూడా దెబ్బతిన్నాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో నూతన ఎక్సైజ్ పాలసీ తీసుకురావాలని మంత్రివర్గానికి సీఎం సూచించారు.

## జగన్ పేరు, బొమ్మ తొలగింపు

పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ పేరు, బొమ్మలు, రాజకీయ పార్టీల లోగో తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 21.86లక్షల పట్టాదారు పాసు పుస్తకాలపై కొత్తగా రాజముద్ర ముద్రించి ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 77 లక్షల సర్వే రాళ్ళపై మాజీ సీఎం జగన్ బొమ్మ తొలగించి వాటిని వినియోగించుకునేందుకు ఆమోదం తెలిపింది. 22 ఏ, ఫ్రీ హోల్డ్ భూములు వివాదాలపై రెవెన్యూ సదస్సుల నిర్వహణకు, వివాదాలలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భవిష్యత్‌లో భూముల రికార్డులు తారుమారుకాకుండా మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం కేబినెట్ కు సూచించారు.

## ఇసుక పాలసీ

సులభతర, సమర్థవంతమైన ఇసుక విధానానికి చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. డిజిటల్ విధానం ద్వారా ఇసుక బుకింగ్, ఇసుక లభ్యతను మెరుగుపరచడం, వినియోగదారులకు రవాణాను సులభతరం చేయడం, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వంటి ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇసుకకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు.

## కొత్త రేషన్ దుకాణాలు

కొత్తగా 2,774 రేషన్ దుకాణాల ఏర్పాటుకు, కొత్తగా ఏర్పాటుచేసిన రేషన్ షాపుల్లో ఈ-పోస్ మిషన్ల కొనుగోలుకు రూ.11.51 నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## వికసిత్ ఆంధ్ర - 2047

వికసిత్ ఆంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని, వారి సలహాలు, సూచనలు ప్రతిబింబించే విధంగా, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా విజన్ డాక్యుమెంట్ కు రూపకల్పన చేయాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు. దీని కోసం గ్రామ సభలు నిర్వహించి ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, ఆలోచనలు తెలుసుకోవాలని కేబినెట్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

పీఏల జీతం 18,000 నుండి 36,000కు,పీఎస్ ల జీతం 50,000లకు పెంచాలని చేసిన ప్రతిపాదనకు కేబినెట్ అమోదం తెలిపింది. ప్రతి మంత్రికి నలుగురు చొప్పున(ఒక పీఆర్వో,ఒక విజన్ మెయింటెనెన్స్ అధికారి,సోషల్‌మీడియా మేనేజర్స్ ఇద్దరు) మొత్తం మంత్రుల పేషీల్లో 96పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం. 3 వారాల్లో సంబంధిత నియామకాలను భర్తీ చేయాలని నిర్ణయించారు.

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (NICDIT) పేరును ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (AP - ICIDCL)గా, ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లకు కూడా పేర్లు మార్చాలని నిర్ణయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

మెరిట్ జాబితాలో మిగిలిపోయిన ఆసక్తిగల, అర్హులైన బి.కాం అభ్యర్థులను గ్రేడ్-2కేటగిరిలో వార్డ్‌వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీలుగా నియమించేందుకు 269సూపర్ న్యూమరీ పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

అనంతపురం జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీ నెం.4461,కొండూరు రామచంద్రారెడ్డి(73) ముందస్తు విడుదలకు ప్రత్యేక రిమిషన్ మంజూరు కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## ఈ-కేబినెట్

ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ అన్నీ ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తుంది. వాస్తవికతకు అద్దంపడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం. కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుం టుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది.సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్‌ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది.


కాగా రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు, భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుందని, దీనిపై ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు.



# సుదినం, శుభపరిణామం

## పోలవరానికి నిధులు కేటాయించిన కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడమే కాకుండా ప్రాజెక్టు నిర్మాణానికి నిర్దిష్టమైన క్యాలెండర్ ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు. దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలవనరుల శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 2027 మార్చి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ ప్రకారమే ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. బుధవారం సచివాలయంలో మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు కేటాయించటం నిరాశ, నిస్పృహలో ఉన్న రాష్ట్రానికి భరోసాగా ఉందన్నారు. పోలవరం ఫేజ్-1 కు రూ.30,436.95 కోట్లు ఖర్చు అవుతుంది. పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడానికి ముందు రాష్ట్ర తరపున రూ.4,730.71 కోట్లు ఖర్చు చేశాం. దాన్ని రాష్ట్ర వాటాగా పరిగణించి మిగిలిన నిధులు కేంద్రం ఇచ్చేలా నిర్ణయించుకున్నాం. కేంద్రం నుండి రూ.25,706 కోట్లు మొత్తంగా రావాల్సి ఉంది. అందులో రూ.15,146 కోట్లు గతంలో విడుదల చేశారు. భూ సేకరణ, పరిహారానికి రూ.1,095 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. మిగిలిన రూ.12,127 కోట్లు ఇవ్వడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఆ నిధుల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6 వేల కోట్లు, 2025-26 మధ్య రూ.6,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. దక్షిణ భారతదేశంలో తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉన్నాయి. ఏపీకి గోదావరి, కృష్ణా నదులు ఉన్నాయి. ఏటా వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. పోలవరం నిర్మాణంతో నదుల అనుసంధానం చేసి నీటి ఇబ్బందులు తొలగించొచ్చు. 2014లో విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టు ముందుకెళ్లాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని, అవి కలిపిన తర్వాతే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్తే అప్పటికప్పుడు కేంద్ర కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. 2014-19 మధ్య 28 సార్లు పోలవరంలో క్షేత్రస్థాయికి వెళ్లి పనులు పరిశీలించా, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించా. పోలవరంను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని పనిగా పెట్టుకుని 72 శాతం పూర్తి చేశాం. టీడీపీ హయాంలో ఐదేళ్లలో రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. ఒకే రోజున 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాం. డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తి చేశాం. నిర్వాసితుల కోసం 4,114 కోట్లు ఖర్చు చేశాం. మేం ఖర్చు పెట్టిన వాటిల్లో నుండి కేంద్రం రూ.4,998 రీయింబర్స్ చేసింది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహం పట్టుకుంది. విలువ తెలియని వ్యక్తులు వస్తే ఏం జరుగుతుందో అదే జరిగింది. ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజునే పనులు నిలిపేయాలని ఆదేశాలు ఇచ్చారు. పోలవరంలో కాంట్రాక్టు సంస్థ ఉండటానికి వీల్లేదని పంపించేశారు. ప్రాజెక్టును అనాథగా మార్చారు. దీన్ని అహంభావం అనుకోవాలో, పిచ్చి అనుకోవాలా అర్థం కాలేదు. రివర్స్ టెండరింగ్ అంటూ పైశాచిక ఆనందాన్ని పొందారు. 2019 మే నెల నుండి 2020 అక్టోబర్ నెల వరకు ప్రాజెక్టు పనులను గాలికొదిలేశారు. టీడీపీ హయాంలో కొనసాగిన విధంగా పనులు సాగి ఉంటే, కాంట్రాక్టర్‌ను మార్చకుండా పనులు కొనసాగించి ఉంటే 2021కే ప్రాజెక్టు పూర్తయ్యేది. కానీ నిర్లక్ష్యం చేయడంతో కాఫర్ డ్యాం, డయాఫ్రంవాల్ కొట్టుకుపోవడంతో నష్టం వాటిల్లింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4,167 కోట్లు మాత్రమే ప్రాజెక్టుకు ఖర్చు చేసింది. మేము ఖర్చు చేసిన దానికి కేంద్రం బకాయిల కింద రూ.8,382 కోట్లు ఇస్తే...వాటిల్లో రూ.3,345 కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా గత పాలకులు దారి మళ్లించారు. ఇది ఎంత బాధ్యతారాహిత్యమో, నిర్లక్ష్యమో అర్థమం చేసుకోవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు.

### కేంద్రం చెప్పినా గత పాలకులు వినలేదు

కాంట్రాక్టర్లను మార్చొద్దని అనాడే కేంద్రం రెండు సార్లు హెచ్చరించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చైర్మన్ లేఖ రాసినా గత ప్రభుత్వం వినలేదు. హైద రాబాద్ ఐఐటీ ప్రతినిధులు వచ్చి ప్రాజెక్టు పరిస్థితిపై రీసెర్చ్ చేశారు. వారితో కూడా అడ్డమైన వాదనలు చేశారు. 2014-19మధ్య సీడబ్ల్యూసీ, కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం, ఇంజనీర్లంతా ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయాలు తీసుకుని పనులు చేపడితే... ప్రాజెక్టు ఆలస్యంపై హైదరాబాద్ ఐఐటీ వారికి కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు.కానీ ఒక వ్యక్తి దుర్మార్గ చర్యలు, అవగాహన లోపం వల్ల జాతికి ఎంత నష్టం జరుగుతుందో పోలవరం ప్రాజెక్టు ఉదాహరణ. ఇటీవలి ఎన్నికల్లో కేంద్రంలో మళ్లీ ఎన్డీఏ వచ్చింది. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో రాష్ట్రానికి సాయం అందించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. దీంతో పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తవుతుందన్న నమ్మకం ప్రజల్లో కలిగింది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవంరకు మళ్లీ జీవం పోశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### సీమను సస్యశ్యామలం చేస్తాం

పోలవరం ప్రాజెక్టు ఆలస్యం అయ్యేకొద్ది నిర్మాణ వ్యయం పెరుగుతుంది. వైసీపీ ప్రభుత్వం గోదావరిలో ముంచిన పోలవరాన్ని పైకి తెచ్చాం...ట్రాక్‌లో పెట్టాం. ఫేజ్-1ను 2027 మార్చి నాటికి పూర్తి చేస్తాం.పోలవరం ఎడమకాలువ ద్వారావిశాఖ వరకూ నీళ్లు ఇవ్వొచ్చు. పట్టిసీమ, పురుషోత్తపట్నంను గత ఐదేళ్లు వినియోగించకుండా పంటలు ఎండ బెట్టారు. ఇప్పుడు ఏలేరు రిజర్వాయర్‌కు పురుషోత్తపట్నం ద్వారా నీళ్లు ఇస్తున్నాం. త్వరలో పురుషోత్తంపట్నం ఎత్తిపోతల ద్వారా అనకాపల్లికి నీరందిస్తాం. మరో వైపు పట్టిసీమ ద్వారా కృష్ణాకు గోదావరి నీళ్లు తెచ్చి నాగార్జున సాగర్ కుడి కాల్వలో ఎత్తిపోస్తాం. వైకుంఠ పురం ఎత్తిపోతల పూర్తిచేస్తే గోదావరినీటిని నాగార్జున సాగర్ కుడి కాల్వకు 150 టీఎంసీలు మళ్లించవచ్చు. తద్వారా కృష్ణా నదిలో నీటి లభ్యత పెంచి సీమకు అందిస్తాం. నల్లమల గుండా బనకచర్లకు నీటిని తీసుకెళ్తే సీమలోని అన్ని రిజర్వాయర్లను నీటితో నింపొచ్చునని సీఎం వివరించారు.

### కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ఇండస్ట్రియల్ పార్కులతో లక్ష ఉద్యోగాలు

దేశంలోని 12 ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో ఏపీకి 3 కారిడార్లు వచ్చాయి. విశాఖ-చెన్నై, బెంగళూరు-చెన్నై, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఏపీకి వచ్చాయి. ఈ 3 కారిడార్లలో రూ.28,602 కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం ముందుకొచ్చింది. దీని ముఖ్య ఉద్దేశం ఉద్యోగ, ఉపాధి కల్పన. కడప, కర్నూలు జిల్లాల్లో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించటం సంతోషదాయకం. కడప జిల్లాలోని కొప్పర్తిలో 2,590 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ద్వారా రూ.2,137 కోట్లు పెట్టుబడులు వచ్చి 54 వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లులో 2,600 ఎకరాల్లో హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ రూ.2,746 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. తద్వారా 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కృష్ణపట్నంలో కూడా హబ్ కు అనుమతి వచ్చింది. దీనికి రూ.18 వందల కోట్లు ఖర్చు చేస్తాం. త్వరలో నక్కపల్లిలో ఫార్మాహబ్ కు టెండర్లు పిలుస్తాం. రాష్ట్రంలో వివిధ సంస్థలు, ప్రాజెక్టులు మళ్లీ ముందుకు కదిలే పరిస్థితి వచ్చింది. దీనికి సహకరిస్తున్న కేంద్రానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇవన్నీ పూర్తి చేసుకుంటే ఎకానమీ గ్రోత్ తో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయి. కానీ గతంలో సర్వనాశనం చేసి, ఇప్పుడు మళ్లీ నిధులు రావటం మా ఘనత అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని జగన్ రెడ్డిపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్ లాంటి వ్యక్తి పార్టీ నడపడం సమాజానికి చేటు

జగన్ లాంటివ్యక్తులు పార్టీలు నడపడం సమాజానికి నష్టం...జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదు. ఇన్నేళ్ల నా రాజకీయ జీవితంలో జగన్ లాంటి విధ్వంసకారుడిని చూడలేదు. రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్లు కాంట్రాక్టర్లకు బకాయిలుఇవ్వాలి.రాష్ట్రానికి కియా మోటార్స్ తెచ్చేందుకు కోసం సౌత్ కొరియా వెళ్లి ఆహ్వానించాం. వారుఇక్కడ పెట్టుబడి పెట్టడానికి, నమ్మకం కల్పించడానికి ఎన్నో వ్యయప్రయాసలు పడ్డాం. ప్రాజెక్టు పెట్టాలంటే నీరు అవసరమని కియా వారు అంటే 8 నెలల్లోనే గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి నీళ్లిచ్చి వారికి నమ్మకంకలిగిస్తే అప్పుడు పరిశ్రమ నెలకొల్పారు. కానీ గత ఐదేళ్ల పాటు అలాంటి కియా పరిశ్రమకు ఇవ్వాల్సిన రూ.17 వందలకోట్లు ప్రోత్సాహకాలుఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ఇలా చేస్తే ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు వస్తారా? పంచాయతీ రాజ్ శాఖలో రూ.990 కోట్లు ఎక్కడికి మళ్లించారో తెలీదు. కానీ మేము వచ్చాక వాటిని విడుదల చేశాం... మళ్లీ రూ.11వందల కోట్లు విడుదల చేయబోతున్నాం. నిధులకోసం కేంద్రం వద్దకు వెళ్తే గతంలో ఇచ్చిన నిధుల ఖర్చుకు సంబంధించి యూసీలు ఇవ్వలేదని ఎదురు లేఖలు పంపుతున్నారు. గత ప్రభుత్వం కారణంగా ఢిల్లీలో మన అధికారులు కూడా తలెత్తుకోలేని పరిస్థితి దాపురించింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. కేంద్రంలో మన అధికారులు లేకపోతే అదిమనకు అవమానకరం. అలాంటి దారుణమైన పరిస్థితిని కల్పించారు. ఇప్పుడిప్పుడే మన ఏపీ బ్రాండ్ సెట్ అవుతోంది. జగన్ లాంటి వ్యక్తులు సమాజంలో లేకుండా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. జగన్ కనీసం ఎమ్మెల్యేగా ఉండటానికి కూడా అర్హత లేని వ్యక్తి. రాజధానిలో జగన్ చేసిన కంపు అంతాఇంతా కాదు. దాన్ని శుభ్రం చేయడానికి అమరాతిలో రూ.35 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది...ఎక్కడ చూసినా విధ్వంసమే సృష్టించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.

### ఆ నేతలను చూస్తుంటే జుగుప్స కలుగుతోంది

వైసీపీలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్యారెక్టర్ల గురించి రోజుకొక అంశం బయటకు వస్తుంటే చూసి విస్తుపోతున్నా. నా ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి దారుణమైన పార్టీని, వ్యక్తులను చూడలేదు. ఇన్ని దుర్మార్గాలు బయటపడుతున్నా ఆ పార్టీని నడుపుతున్న వ్యక్తి మాట్లాడరా? బాధ్యత లేదా? ఇవన్నీ చూస్తుంటే సిగ్గుగా అనిపించడం లేదా? దోపిడీ కోసం తెచ్చిన మద్యం విధానాన్ని కూడా సమర్థించుకుంటున్నారు. సొంత బ్రాండ్లు పెట్టుకునే హక్కు ఎవరిచ్చారు? ఇలాంటి వారితో రాజకీయాలు చేయాల్సి వస్తోందని బాధగా ఉంది. కొందరు పోలీసులు కూడా ఎలా ప్రవర్తించారో చూశాం. నా ఇంటికి తాళ్లు కట్టారు. అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకున్నారు. నాపై రాళ్లు వేయించి ప్రజాస్వామ్యం అన్నారు. గత ఐదేళ్లు పాత్రికేయులు కూడా ప్రశాంతంగా లేరు. వారి మొహాల్లో కూడా ఎక్కడో తెలియన బాధ, బయం కనిపించాయి. ఇప్పుడే వారి మొహాల్లో మళ్లీ ప్రశాంతత కనిపిస్తోందని సీఎం అన్నారు.

### సరైన వ్యక్తికి.. సరైన స్థానం కల్పిస్తాం

నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తాం. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిత గుర్తింపు ఉంటుంది. సరైన వ్యక్తికి సరైన హోదా కట్టబెడతాం. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. పార్టీ కోసం కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేశారు. ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటన్నింటినీ పార్టీ గుర్తిస్తుంది. గత పాలకులు చేసిన దుర్మార్గాలను సరిదిద్ది పాలన గాడిన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధిపథంలో నడిపిస్తాం. పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచింది. ప్రజల్లోనూ పార్టీ కార్యకర్తల్లోనూ ఆకాంక్షలు ఎన్నో ఉన్నాయి. వారి ఆశలు ప్రతిఫలించేలా, వారి ఆకాంక్షలు ప్రతిభింబించేలా పదవుల పంపిణీ ఉంటుంది. మిత్ర పక్షాలతో చర్చించి పదవుల పంపకంలో మిత్రధర్మం పాటించాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో ఉత్పత్తయిన పత్తి మొత్తం కొనుగోలు చేయాలి

## కేంద్రానికి లేఖరాస్తామన్న మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత

- పత్తిలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల తొలగింపుతోనే అధిక ధర
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తేనే సెస్ మినహాయింపుపై నిర్ణయం
- పత్తి రైతులకు అండగా ఉంటామని మంత్రుల స్పష్టీకరణ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టం చేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఐకు, కేంద్రానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. బుధవారం సచివాలయంలో పత్తిలో వ్యర్థాల తొలగింపు, రైతులకు అధిక ధర లభ్యంపై జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత సమావేశమయ్యారు. పత్తిలో వ్యర్థాల వల్ల ధర తగ్గుతుండటంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత పవర్ ప్రజంటేషన్ ద్వారా




వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీనివల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి సేకరణ సమయంలో కాటన్ సంచులు వాడకం వల్ల ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పడే అవకాశం ఉండదన్నారు. ఇందుకు వ్యవసాయశాఖాధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని మంత్రి సవిత సూచించారు.



### వంద శాతం ఈ క్రాప్‌తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ క్రాప్ లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ క్రాప్ లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలని ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టంచేశారు. అదే సమయంలో ఈ క్రాప్‌లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వెల్లడించారు. పత్తి దిగుబడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగం నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జ్యూట్ సంచులు, కాటన్ సంచులు వినియోగంలోకి తీసుకురావాలని, రైతులను చైతన్యం చేసేందుకు అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యాలు, సీసీఐ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పత్తి రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. పత్తి సాగులో అధిక ఉత్పత్తికి మేలైన వంగడాలు రూపొందించాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావన మూర్తి, వ్యవసాయశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నక్యాంటీన్ కు విరాళం

సాలూరుకు చెందిన మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ కేతిరెడ్డి చంద్రశేఖర్ అన్నక్యాంటీన్‌కు 1 లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి చెక్కును అందజేయగా ఆయన అభినందించారు.

### ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన జైషాకు

## మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి(చైతన్యరథం): అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్‌గా ఎన్నికైన జై షాకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. జై షా పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.



# రాష్ట్ర అభివృద్ధికి అండగా కేంద్రం

- పోలవరానికి రూ.12 వేల కోట్లు ఇచ్చేందుకు అంగీకారం
- రెండు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు ఓకే
- కొప్పర్తి, ఓర్వకల్లులో ఏర్పాటు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడి



ఢిల్లీ: ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రానికి వివిధరకాల పరిశ్రమలు వచ్చేందుకు కేంద్రం సాయం చేస్తోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. బుధవారం రామ్మోహన్‌నాయుడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తికి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతంలో ఉద్యోగాల కల్పన అనేది చాలా ముఖ్యమైన విషయం అని తెలిపారు. అందుకే రాష్ట్ర సహకారంతో కేంద్రం ఇక్కడ పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుడుతోందని పేర్కొన్నారు.

కొప్పర్తి... విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో, ఓర్వకల్లు.. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా వస్తాయన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తిలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొప్పర్తిలో పునరుత్పాదక శక్తి, ఇంజినీరింగ్, కెమికల్, మెటాలిక్, నాన్ మెటాలిక్, టెక్స్ టైల్స్, ఆటోమొబైల్ కంపెనీలు వస్తాయని అన్నారు. ఇక్కడ రూ.8,800 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముందని తెలిపారు. కొప్పర్తిలో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,137కోట్లను ఖర్చు చేయనుందన్నారు. ఈ హబ్‌తో 54,500 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఓర్వకల్లులో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిదార్ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకోసం రూ.2,786కోట్లు వెచ్చించనున్నట్టు పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 45వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ అటు బెంగళూరుకు, ఇటు చెన్నైకి దగ్గరగా ఉంటుందని, హైదరాబాద్‌కు సమీపంగా ఉంటుందని వివరించారు.

గతంలో అక్కడ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు ప్రాంతాలను ఎంపిక చేసుకున్నాయని, దీనిపై కేబినెట్‌లో కూడా ఆమోదం లభించిందని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఉంటే ఎలాంటి అభివృద్ధి జరుగుతుంది అనేదానికి ఇదొక నిదర్శమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నాయకత్వాన్ని బలపరిచి, ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిన నేపథ్యంలో, రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే ఈ ముగ్గురి నాయకత్వం అవసరమని ప్రజలు భావించారని, కూటమి గెలుపునకు ఇదే కారణమని వివరించారు.

### పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేల కోట్లు

పోలవరం ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్లకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టును గతంలో నిర్మించిన నిర్మాణ సంస్థలకే పనులు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. జగన్ నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పోలవరంపై దృష్టి పెట్టారన్నారు. ఆయన నాయకత్వంలో ఇవన్నీ సాధ్యమవుతున్నాయని చెప్పారు. ఏపీకి నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు పెరిగిన అంచనా వ్యయం రూ.12,000 కోట్ల మేర నిధులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని.. వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు మొదలు పెట్టాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. పెండింగ్ అంశాలను కూడా త్వరగా పరిష్కరించే బాధ్యత తాము తీసుకుని ముందుకు నడిపిస్తామన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ సహా పెరిగిన అంచనా వ్యయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇది ఏపీకి మేలు చేస్తుందన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవు



- కూటమి ప్రభుత్వంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది
- వినాయక పందిళ్లకు సింగిల్ విండో ద్వారా అనుమతులు
- మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉత్తర వీధి ముఖద్వారాన్ని మంత్రి ప్రారంభించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రిబ్బన్ కట్ చేశారు. తుల్లిమిల్లి రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం స్థానికులతో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన వారంతా రెడ్ బుక్ లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించింది. మీడియాకు, ప్రజాప్రతినిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చింది. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగుపర్చాల్సి అవసరం ఉంది. ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై సమీక్షించడం జరిగింది. ఆరోగ్యశ్రీ రద్దుచేస్తారంటూ వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. రద్దు చేస్తే జీవో చూపించాలి. ఆరోగ్యశ్రీతో పాటు కేంద్రం చేపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం చేసి మరింత బలోపేతం చేయటమే మా లక్ష్యం. గత ప్రభుత్వంలో అవలంబించిన విధానాలను సమీక్షించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం. ఇంగ్లీషు మీడియం రద్దు చేస్తామని ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను విస్మరించ కూడదనేది మా సంకల్పం. దశలవారీగా ప్రక్షాళన చేస్తాం. వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో ఆరుగురు, ఏడుగురి వద్దకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి. వినాయక పందిళ్లకు అనుమతుల కోసం 2014-19 మధ్య అవలంబించిన సింగిల్ విండో విధానాన్ని పునరుద్ధరిస్తాం.

## మంగళగిరిలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తాం

మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలిసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తాం. ఎయిమ్స్ అభివృద్ధి కోసం రోజువారీ అవసరాలకు తగ్గట్లుగా నీటి సరఫరా చేస్తాం. హైడ్రా అంశం తెలంగాణకు సంబంధించినది. మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చాం. ఆ హామీకి కట్టుబడి ఉన్నాం. రాజధాని అమరావతిలో ఎక్కడన్నా ఆక్రమణలు జరిగితే అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలతో పాటు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# అమెరికాలో ఘనంగా జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాలు

అమెరికా: అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిఒక్కరిని అలరించాయి. అందాల పోటీలతో పాటు ఆట,పాటల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు. కల్చరల్ గాలా పేరుతో గోల్డెన్ వాయిస్ పోటీలను సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల వారీగా నిర్వహించారు. డాన్సింగ్ సూపర్ స్టార్ పేరుతో సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రవాసాంధ్రులు ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షుడు కృష్ణ లాం మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రవాసాంధ్రుల నుంచి వచ్చిన స్పందన చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన వారందరినీ ఆయన అభినందించారు. జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవ వేడుకలను కూడా విజయవంతం చేయాలని కోరారు. ఈ పోటీలను కల్చరల్ వైస్ ప్రెసిడెంట్ సుష్మ అమృతలూరి, సెక్రటరీ శ్రీ విద్యా సోమతో పాటు టీం గణేష్ ముక్కనంద చెల్లువేది అమర్ అతికం, శ్రావణి వింజమూరి, నివేదిత చంద్రుపట్ల, శిరీష, పావని పూదోట తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సుశాంత్ మన్నె, రవి అడుసుమిల్లి, భాను మాగులూరి, శ్రీనివాస్ గంగ, పద్మజ బెవరా, చంద్ర మాలావతు, ఈసీ కమిటీ సభ్యులు నేతృత్వం వహించారు.









# నేడు విశాఖకు మంత్రి లోకేష్

- సాక్షిపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి
- 'చినబాబు చిరుతిండి..25 లక్షలండి' పేరుతో సాక్షిలో అసత్య కథనంపై న్యాయపోరాటం



అమరావతి(చైతన్యరథం): సాక్షి పత్రికపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయ స్థానంలో గురువారం జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. 'చినబాబు చిరు తిండి.. 25 లక్షలండి' శీర్షికతో 2019 అక్టోబర్ 22న సాక్షి పత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ కథనం ప్రచురించారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను పరువుకు నష్టం కలిగించాలనే ఉద్దేశంతో ఆ కథనం ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని సాక్షికి పంపించారు. సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం ప్రచురించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో తాను అసలు ఆ నగరంలోనే లేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆహ్వానం మీద వచ్చే వీఐపీలకు అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు తాను స్వీకరించలేదని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో చాలా రోజులుగా వాయిదాలు పడిన ఈ కేసు మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్‌తో మళ్లీ మొదలు అవుతోంది.

# కూటమి గెలుపు ఏపీకి ఆక్సిజన్

- మంత్రి పయ్యావుల



అమరావతి (చైతన్యరథం): ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం రాష్ట్ర అభివృద్ధికి ఆక్సిజన్‌లా పనిచేస్తోందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. బుధవారం మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి గెలుపుతో ఏపీలో అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు.

100 రోజుల్లోగానే ఏపీకి కేంద్రం చాలా నిధులు ఇచ్చిందన్నారు. గత ఐదేళ్లలో జగన్ ఢిల్లీ పర్యటనలతో కలగని ప్రయోజనం..సీఎం చంద్రబాబు చేపట్టిన 3 పర్యటనలతో చేకూరిందన్నారు. పోలవరానికి నిధుల విడుదల, అమరావతికి నిధుల సహకారం వంటివి ఏపీకి ఎంతో ఉపయోగకరమైన అంశాలే అని అన్నారు. జగన్ కేసుల కోసం ఢిల్లీకి వెళ్తే.. చంద్రబాబు నిధుల కోసం ఢిల్లీ పర్యటనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జగన్ ఢిల్లీ పర్యటనలకు.. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలకు తేడా ఏంటో ప్రజలకు అర్థమవుతోందని పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.

## నూజివీడు ట్రిపుల్ ఐటీలో

# 800 మంది విద్యార్థులకు అస్వస్థత



నూజివీడు, అమరావతి (చైతన్యరథం): ఏలూరు జిల్లాలోని నూజివీడు ట్రిపుల్ ఐటీలో మంగళవారం ఒక్కరోజే 342 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. గడిచిన 3 రోజులుగా సుమారు 800 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆ విద్యార్థులు జ్వరం, కడుపునొప్పి, వాంతులు,విరేచనాలతో బాధపడుతున్నారు. వీరిని ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కొందరు విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. కాగా ముందస్తు చర్యలు తీసుకోవడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.. ఈ అంశంపై కమిటీ వేశామని ట్రిపుల్ ఐటీ పరిపాలనాధికారి తెలిపారు.

### విచారణ జరిపి సమగ్ర నివేదిక అందించాలి: మంత్రి పార్థసారథి

నూజివీడు ట్రిపుల్ ఐటిలో చదువుతున్న విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. ట్రిపుల్ ఐటి కళాశాల అధికారులతో మాట్లాడి అనారోగ్యానికి గల కారాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సంస్థలో చదువు తున్న విద్యార్థులందరికీ అవసరమైన వైద్య పరిక్షలు చేయించాలని, అనారోగ్యానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే ట్రిపుల్ ఐటి రిజిస్ట్రార్ ఇతర అధికారులతో మంత్రి మాట్లాడి విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు.వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అనారోగ్యానికి గల కారణాలపై విచారణ జరిపి సమగ్రమైన నివేదికను తక్షణం అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేసారు. తక్షణం నూజివీడు ట్రిపుల్ ఐటికి వెళ్లి విద్యార్థులకు అందుతున్న వైద్యం, విద్యార్థులు



### మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి నారా లోకేష్

ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల అస్వస్థతపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం



వ్యక్తం చేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో గత 3 రోజులుగా విద్యార్థులు పెద్దఎత్తున అనారోగ్యానికి గురయ్యారన్న వార్త తనను ఆందోళనకు గురిచేసిందన్నారు.తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని.. ఇలాంటివి పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాలపై ఆరా తీయాలని ఏలూరు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సెర్మిష్ట నూజివీడు ట్రిపుల్ ఐటికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

# అభివృద్ధి పనులపై సీఎస్‌లతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

అమరావతి(చైతన్యరథం): అభివృద్ధి పనులపై అలసత్వం తగదని వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పథకాల అమలుకు సంబంధించిన నిర్ణయాల్లో జాప్యం తగదన్నారు. జాతీయ రహదార్లు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు, అమృత్-2.0 వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల సీఎస్‌లతో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన





కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కాంతాలాల్ దండే, జె.నివాస్, హరి నారాయణ, గంధం చంద్రుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వీరవల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు

- స్థల పరిశీలన చేసిన రైల్వే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు
- తుది అలైన్‌మెంట్ ఎంపికకు అభిప్రాయ సేకరణ

విజయవాడ(చైతన్యరథం): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ- ఏలూరు సెక్షన్‌లో తేలప్రోలు-నూజివీడు రైల్వేస్టేషన్ల మధ్యలో ఎల్‌సీ 331 రైల్వే మాన్యువల్ గేటు స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) నిర్మాణానికి బుధవారం స్థల పరిశీలన జరిగింది. రైల్వే ప్లానింగ్ డిపార్టుమెంట్ ఇంజనీర్లు డి.సాయికుమార్, సిహెచ్.శ్రీకాంత్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ట్రాన్స్‌కో, ఎన్‌హెచ్ఏఐ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, స్థానిక రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు వీరవల్లి రైల్వే గేటు దగ్గర తుది అలైన్‌మెంట్ ఎంపిక త్వరగా పూర్తికావటానికి సలహాలు, సూచనలు సేకరించారు. ఈ సందర్భంగా రైల్వే ప్లానింగ్ ఇం జనీర్లు మాట్లాడుతూ ఇప్పుడున్న ఆర్‌అండ్‌బీ రోడ్డు మీద యథాతథంగా ఒక అలైన్‌మెంట్, రంగన్నగూడెం-కొమ్మూరు రోడ్డు దగ్గర నుంచి ఎడమవైపు శాలివాహన కాలనీ మీదుగా వీరవల్లి రెండు చెరువుల జంక్షన్‌కు ఒక అలైన్‌మెంట్ రూపొందించటం జరిగిందని తెలి పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆర్‌వోబీ నిర్మాణానికి టెండర్లు పిలవటానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



### గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం ఆగింది

ఆర్‌వోబీ నిర్మాణానికి మొట్ట మొదటి నుంచి ఢిల్లీ స్థాయిలో కృషి చేసిన హనుమాన్ షుగర్స్ మాజీ చైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్, సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తదితరులు రైల్వే అధికారులతో మాట్లాడుతూ 2018లోనే ఈ ఆర్‌వోబీ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుంచి అప్పటి మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఏలూరు ఎంపీ మాగంటి బాబును ఢిల్లీకి తీసుకువెళ్లి అప్పటి రైల్వే మంత్రి పీయూష్ గోయల్, రైల్వే బోర్డు చైర్మన్ అశ్వినీలోహానీ దృష్టికి తీసుకువెళ్లి ఫీజుబిలిటీ తీసుకువచ్చామని వివరించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం 50శాతం నిధులు ఇవ్వకపోవటంతో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనల తో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి రైల్వే ఉన్నతాధికారులతో చర్చించడంతో ఆర్‌వోబీ నిర్మాణానికి మళ్లీ అడుగులు పడ్డాయని తెలిపారు. ఈ ఉమ్మడి తనిఖీ ద్వారా వెంటనే ఆమోదయోగ్యమైన అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి ఆర్‌వోబీ నిర్మాణానికి టెండర్లు పిలవాలని దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సంయుక్త స్థల పరిశీలనలో స్థానిక రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీరు వి.రవికుమార్, పీడబ్ల్యూడి ఎల్.పాండురంగారావు, ట్రాన్స్‌కో ఈఈ ఎస్.కోటేశ్వరరావు, డీఈఈ పి.ఎస్.చిట్టిబాబు, పంచాయతీరాజ్‌ఏఈ ఎ.వి.ఎస్.స్వామి, ఆర్అండ్‌బీ, ఏఈ ఎం.వి.నాగేశ్వరరావు, వివిధ శాఖల ఏఈలు డి.జయరాజు, మహ్మద్ షకూల్ అహ్మద్, టి.సి.దాసు, వీఆర్వో శేఖర్, రైతు నాయకులు కసుకుర్తి అర్జునరావు, మందాడి రవీంద్ర, గుండపనేని సుబ్బారావు, అమృతపల్లి సూర్యనారాయణ, పుసులూరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వైసీపీలో చేరలేదని బుగ్గన అనుచరుల భూకబ్జా

- మామిడి మొక్కలు పీకేసి ఆటోనగర్ పేరుతో బోర్డులు
- బుగ్గనతో మాట్లాడాలంటూ తహసీల్దారు బ్రోకర్ పనులు
- ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీలో 1995 నుంచి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్న తనను వైసీపీలోకి చేరలేదని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆయన అనుచరులు కక్షగట్టి తన వెంట తిరుగుతున్న కొందరి పొలాలు 4.26 ఎకరాలు కబ్జా చేసి రాత్రికి రాత్రే తోటలో ఉన్న మామిడి మొక్కలను పీకేసి ఆటో నగర్ పేరుతో బోర్డు పెట్టారని నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్లకు చెందిన మేకల నాగరాజు వాపోయాడు. ఈ వ్యవహారంపై తహసీల్దారును ప్రశ్నిస్తే బుగ్గనను కలవాలని చెప్పాడని ఆవేదన వ్యక్తం చేశాడు. వైసీపీ కండువా వేసుకోవాలని బెదిరించారని, భూమిని లాక్కుని నేటికీ పరిహారం ఇవ్వలేదని, ప్రశ్నించినందుకు పోలీసుస్టేషన్ తీసుకెళ్లి జైలుకు పంపిస్తామని భయపెట్టారని నాగరాజు వాపోయాడు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు తన గోడు చెప్పుకుని న్యాయం చేయాలని వేడుకున్నాడు. వెంటనే మంత్రి అక్కడి అధికారులకు ఫోన్ చేసి సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రితో పాటు ఎమ్మెల్సీ అశోక్‌బాబు, దూండి రాకేష్, స్వామిదాసులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### వైసీపీ నేత అండతో అక్క దేవతల ఆలయం ఆక్రమణ

అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం మూరే వాండ్లపల్లె వైసీపీ నేత అండతో తాటిగుం టిపల్లె పంచాయతీ బర్నేపల్లిలో పూర్వకాలం నుంచి ఉన్న అక్క దేవతల ఆలయాన్ని గుండ్లూరు వెంకటరమణ, ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం ఆక్రమించుకుని జేసీబీతో కూలగొట్టి గుడి కోనేరును దున్నేశారని వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గుడిని కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రశ్నించినందుకు మహిళపై పిడిగుద్దులు

తమ స్థలంలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు వేస్తుండటంపై ప్రశ్నించినందుకు ఒక మహిళనని కూడా చూడకుండా దారుణంగా కొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు పెద్ద తండా గ్రామానికి చెందిన జరబల కొండా భార్య జానకి ఫిర్యాదు చేశారు. డొక్కలో పొడుస్తూ.. పైట లాగేసి పిడి గుద్దులు గుద్దారని, కర్రలతో కొట్టారని అడ్డుకోబోయిన తన భర్తను చంపడానికి చూశారని వాపోయింది. వారినుంచి తప్పించుకుని డయల్ 100కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేశామని, తమను కొట్టి చంపడానికి వచ్చి వారిపై,స్థలంలో ఫెన్సింగ్ రాళ్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూమి సర్వే కోసం సర్వేయర్ లంచం డిమాండ్

- తన భూమికి సర్వే చేసి పట్టా పాసుపుస్తకం ఇవ్వాలని ఐదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని..మండల సర్వేయర్ శ్రీనివాసుల నాయక్ లంచం డిమాండ్ చేశాడని అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం తాటి గుంటిపల్లికి చెందిన కృష్ణయ్య మంత్రికి మొరపెట్టుకున్నాడు.
- గత ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వైసీపీపై మండి పడ్డారు.సమ్మె సందర్భంగా కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచి మిగిలిన వారిని పట్టించుకోలేదని మంత్రికి విన్నవించారు. జిల్లా మండల స్థాయి విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తోన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మిస్ కోఆర్డినేటర్లు, మండల లెవల్ అకౌంటెంట్లు, క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్లకు వేతనాలు పెంచలేదని వాపోయారు. పెరిగిన నిత్యావసరాల దృష్ట్యా జీతాలు పెంచాలని వేడుకున్నారు. ఈపీఎఫ్, సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్షా ప్రాజెక్టులో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, డైలీ వేజ్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎం, అకౌంటెంట్, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచి రిటైర్ అవుతున్న ఉద్యోగులకు వన్‌టైం అలవెన్స్ కింద రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు.

### భూమి తీసుకుని పరిహారం ఇవ్వలేదు

- పల్నాడు జిల్లా మాచవరం మండలం రేకులగడ్డ గ్రామానికి చెందిన పూజ వెంకయ్య సమస్యను వివరిస్తూ పులిచింతల ప్రాజెక్ట్ భూసేకరణలో భాగంగా ఎకరా 90 సెంట్లు తీసుకుని నేటికీ పరిహారం ఇవ్వలేదని, నష్టపోయిన భూమికి పరిహారం ఇప్పించాలని వెంకయ్య వేడుకున్నాడు.
- గత టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైందని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇంటిని ఇవ్వలేదని విజయవాడ బుడమేరుకు చెందిన దివ్యాంగుడు మల్లు శ్రీరాములు వినతిపత్రం అందజేశాడు. తమకు కేటాయించిన ఇంటిని ఇప్పించాలని, తాను నడవలేని దివ్యాంగుడినని వికలాంగ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరాడు.

### ఇంటిపై కరెంట్ వైర్లను పక్కకు మార్పించండి

తన ఇంటిని తగిలేలా కరెంట్ వైర్లు వెళుతున్నాయని, వర్షం పడినప్పుడు ఇంటికి కరెంట్ పాస్ అవుతుందని నంద్యాల జిల్లా రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన చాకలి రజినీకాంత్ వివరించాడు. కరెంట్ షాక్ కొట్టి తన పిల్లలకు చేతులు కాలాయని.. తన ఇంటిపై నుంచి వెళుతున్న వైర్లను పక్కకు మార్పించాలని వేడుకున్నాడు. అలాగే ఆళ్లగ డ్డ నుంచి నంద్యాలకు వయా గాజులపల్లి మీదుగా మధ్యాహ్న సమయంలో బస్సు లేక పోవడంతో విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. బస్సు సౌకర్యం కల్పిం చాలని వేడుకున్నాడు.

### కాలనీకి వైఎస్సార్ పేరు తొలగించాలి

- 2018లో ఆలపాటి రాజేంద్రప్రసాద్, దివంగత అసెంబ్లీస్పీకర్ కోడెల శివప్రసాద్ చేతుల మీదుగా తెనాలి నియోజకవర్గం జగ్గిరెడ్డిగుంటపాలెం శివారులో దాదాపు 300ప్లాట్లు ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాలనీకి రోడ్లు వేయిస్తామని చెప్పి వైఎస్సార్ కాలనీ అని పేరుపెట్టింది. అధికారంలోకి వచ్చాక రోడ్లు వేయించలేదని కాలనీవాసులు అర్జీ ఇచ్చారు. వైఎస్సార్ పేరును తొలగించి నాదెండ్ల మనోహర్ కాలనీ లేదా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కాలనీగా నామకరణం చేయాలని వినతిపత్రం ఇచ్చారు.
- మినీ గోకులం పథకంలో అర్హులకు న్యాయం చేయాలని పల్నాడుజిల్లా నూజెండ్ల మండలానికి చెందినమాలేపాటి శివశంకరావు వేడుకున్నారు.
- తన తండ్రికి వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్‌లో షేక్ ఖాదర్ తండ్రి చిన ఖాశీం పేరు మీద తప్పుగా మార్చారని న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తుళ్లూరుకు చెందిన షేక్ అబ్దుల్లా మొరపెట్టుకున్నాడు.
- చిత్తూరు జిల్లా కొండయ్యగారిపల్లి పంచాయతీ తట్టివారిపల్లి ప్రజలు సమస్యను వివరిస్తూ శ్మశాన వాటిక లేకపోవడంతో దహన సంస్కారాలకు ఇబ్బందిగా మారిందని శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.





# 596 జీవోతో వైసీపీ నేతల అసైన్డ్ భూ దందా

- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి
- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్

అమరావతి (చైతన్యరథం): అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులంటూ జగన్ ప్రభుత్వం తెచ్చిన ఉత్తర్వులతో ఉత్తరాంధ్రలో రూ.వేల కోట్ల అసైన్డ్ భూములను వైసీపీ నేతలు కొట్టేశారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ ఆరోపించారు. నిషిద్ధ జాబితా (22) నుంచి తొలగించిన భూముల (ఫ్రీహోల్డ్) వ్యవహారాల్లో నాడు జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయని తెలిపారు. 20 ఏళ్లు దాటిన అసైన్డ్ భూములను నిషిద్ధ జాబితా నుంచి తప్పించే పేరుతో గడువు దాటని భూములనూ పేదల నుంచి స్వాహా చేశారన్నారు. అసైన్డ్ భూముల విషయంలో నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, నాటి ప్రభుత్వ పెద్దలపైనా తీవ్ర ఆరోపణలు కూడా వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యాజమాన్య హక్కుల కల్పనకు సంబంధించిన జీవో 596 విడుదల కాకముందే ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల నుంచి అసైన్డ్ భూములు అగ్రిమెంట్ల పేరుతో గుప్పిట్లోకి తీసుకు న్నారు.. ఉత్తర్వులొచ్చిన కొద్దిరోజుల్లోనే రిజిస్ట్రేషన్ల జరిగిపోయాయని తెలిపారు. నాటి ప్రభు త్వ పెద్దల బినామీలు, స్థిరాస్తి వ్యాపారులు విలువైన భూములను కారు చౌకగా కొట్టేశారని మండిపడ్డారు. అసైన్డ్ భూములపై పేదలకు శాశ్వత హక్కులు (ఫ్రీ హోల్డ్) కల్పిస్తూ జగన్ సర్కారు గతేడాది అక్టోబరు 27న చట్టం చేయగా అప్పటి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆగమేఘాలపై ఆ ప్రొసీడింగ్స్‌ను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపించారని, జీవో 596 డిసెంబరు 19న రాగా వెంటనే రిజిస్ట్రేషన్లు మొదలు పెట్టేశారని చెప్పారు. ముందుగానే కొందరు విశాఖలో తిష్ట వేసి అగ్రిమెంట్లు వేసుకోగా ఆ సర్వే నెంబర్ల కు మాత్రమే ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు మంజూరు చేశారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, ఇతర జిల్లాల్లోనూ ఈ అక్రమాల భూదందా జరిగిందని, వాటన్నింటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.



చైతన్యరథం



విశాఖపట్నం
చేరుకున్న విద్య, ఐటి శాఖల
మంత్రి నారా లోకేష్‌కు బుధవారం
రాత్రి విమానాశ్రయంలో ఘన
స్వాగతం పలికిన టీడీపీ సీనియర్
నేతలు, కార్యకర్తలు.




























చైతన్యరథం

# ఏకలవ్య పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

◆నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

◆కొడవలూరు పరిధిలోని ఈఎంఆర్ఎస్ పాఠశాల పరిశీలన

◆ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తామని హామీ

నెల్లూరు (చైతన్యరథం): గిరిజనాభివృద్ధికి ఎంతో ఊతమిచ్చే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఎంపీ గారికి స్థానిక నాయకులు, పాఠశాల ప్రిన్సిపల్ విశ్వప్రతాప్ శుక్లా, ట్రైబల్ వెల్ఫేర్ పీడీ పరిమళ, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అన్ని ప్రాంతాలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశీలించి డోర్లు లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌ను అడిగి వివరాలు ఆరా తీశారు. అలాగే తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంపై ఎంపీ వేమిరెడ్డి



ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. అలాగే ప్రయోగశాలలను పరిశీలించి ఏమేం వసతులు ఉన్నాయి, ఏం ఏర్పాటు చేయాలన్న దానిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాంగణంలో నిర్మించిన విద్యార్థుల భోజనశాల ప్రారంభానికి నోచుకోకపోవడంపై ఆరా తీశారు. భోజనశాలను త్వరలోనే ప్రారంభించి విద్యార్థుల ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఆగిపోయిన స్టేడియాన్ని పరిశీలించారు. బోధన, బోధనేతర సిబ్బంది నియామకంపై తప్పకుండా కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖమంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్ సూచనలతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఏకలవ్య మోడల్ పాఠశాల కేవలం పేరుకే పరిమితమైందని, తప్పకుండా ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తామన్నారు. దాదాపు 20 ఎకరాల్లో ఈ పాఠశాల ఉన్నా, అన్ని వసతులు ఉన్నా... సరిచేయాల్సిన విషయాలు చాలా ఉన్నాయని వివరించారు. ఇక్కడ ఉన్నవాళ్లలో చాలామంది హిందీ మాట్లాడే సిబ్బంది ఉన్నారని, దాంతో విద్యార్థులు ఏం చెబుతున్నారో అర్థం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తప్పకుండా తెలుగు తెలిసిన సిబ్బందినే నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. దాంతో కమ్యూనికేషన్ కూడా సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపై ఆరా తీశారు. అలాగే నూతనంగా నిర్మించిన డైనింగ్ హాలును త్వరలోనే ప్రారంభించి విద్యార్థుల అవస్థలను పరిష్కరిస్తామన్నారు. గిరిజనాభివృద్ధే ధ్యేయంగా ఎంతో ఉన్నత ఆశయాలతో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారని, తప్పకుండా ఈ పాఠశాలలో పూర్తిస్థాయి వసతులు కల్పించి గిరిజనుల ఉన్నతికి పాటుపడతామన్నారు. జిల్లాలోనే ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎంపీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పీడీ పరిమళ, తహసీల్దారు స్ఫూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ విశ్వ ప్రతాప్, టీడీపీ ముఖ్య నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కొడవలూరు మండల టీడీపీ ముఖ్య నాయకులు, అధ్యాపక సిబ్బంది, గెస్ట్ ఫ్యాకల్టీ, అధ్యాపకేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ శీనయ్య, సభ్యులు పద్మ, చెంచుకృష్ణ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

◆ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి

◆నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. వలేటివారిపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 50 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆధునాతన వైద్య పరీక్షల కోసం నిర్మించబోయే నూతన భవనానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పైసా ఖర్చు లేకుండా ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2014 -19 సంవత్సరాల మధ్య టీడీపీ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వందల కోట్ల రూపాయలను చంద్రబాబు విడుదల చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నియోజకవర్గం నుంచే సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. నూతన భవన నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు ఇంటూరి నాగేశ్వరరావు ఆసుపత్రిని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ ఛైర్మన్ గుత్తా వాసుబాబు, మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వేముల గోపాల్‌రావు, ఆసుపత్రి వైద్యులు శ్రీనివాసులు, మణిదీపిక, వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు వలేటి అంజనేయులు, కాకుమాని హర్ష తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు జిల్లాలో గంజాయిని అరికట్టాలి

◆హెూంమంత్రి అనితతో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు

ఏలూరు (చైతన్యరథం): గంజాయి వల్ల యువత మత్తులో జోగుతున్నారని, గత ప్రభుత్వంలో గంజాయి గ్రామాల్లోకి కూడా వ్యాపించి యువత పూర్తిగా మత్తుకు బానిసలయ్యారని, గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టేలా తగు చర్యలు తీసుకునేలా పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు కోరారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం హెూంమంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసి వారితో భేటి అయిన శేషు మంత్రితో మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మహిళల రక్షణ కోసం తీసుకున్న చర్యలు అద్భుతమని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో డాక్టర్ జికెడి ప్రసాద్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు సాధ్యంలోనే పోలవరం పూర్తి

◆ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ



ఒంగోలు చైతన్యరథం: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 70 శాతానికి పైగా పూర్తయిన పోలవరం ప్రాజెక్టును గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 5 శాతం కూడా పూర్తిచేయలేక పోయిందని, ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన ఈ ప్రాజెక్టుపై జగన్‌రెడ్డి కక్ష కట్టాడని, కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాడని, తన సొంత పార్టీ నేతలకు దోచిపెట్టాడని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీ ఛైర్మన్ దా.నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాకతో పోలవరానికి మంచి రోజులొచ్చాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుపై గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 82 సార్లు సమీక్ష చేశాడన్నారు. ప్రతి సోమవారాన్ని పోలవారం గా మార్చి పనిచేశాడన్నారు. ఇటీవల నిపుణుల కమిటీ వచ్చి ప్రాజెక్టును పరిశీలిం చారన్నారు. ప్రాజెక్టును పూర్తిచేసేందుకు వచ్చే రెండేళ్లలో కేంద్రం రూ.12,157 కోట్లు నిధులు ఇవ్వడానికి అంగీకరించడం శుభపరిణామన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అన్నారు. జగన్‌రెడ్డిని ప్రజలు పాతాళానికి తొక్కేశారని, ఇకనైనా బుద్ధితెచ్చుకుని కుట్రలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇక జగన్‌రెడ్డి నాయకత్వంపై వైసీపీ నాయకులకు ఏ మాత్రం నమ్మకం లేదని, అందుకే ఒక్కొక్కరుగా జారిపోతున్నారని తెలిపారు. కొద్దిరోజుల్లోనే వైసీపీ కాలగర్భంలో కలిసిపోతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబ నాయుడు పోలవరం ప్రాజెక్టును శర వేగంగా పూర్తిచేసి ప్రజల కల నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధర్మవరం టీడీపీకి పెట్టని కోట

◆ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక సైనికుడు

◆వారికి అన్ని విధాలుగా పార్టీ న్యాయం చేస్తుంది

◆పరిటాల శ్రీరామ్ వెల్లడి

◆ధర్మవరంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం అంటే.. తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట అని.. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని గాంధీ సర్కిల్లో టీడీపీ కార్యాలయాన్ని ఆయన పునఃప్రారంభించారు. గతంలో ఇక్కడున్న పార్టీ కార్యాలయాన్ని పలు కారణాలతో మరో చోటికి మార్చారు. తాజాగా పాత భవనంలో పార్టీ కార్యకలాపాలు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం క్యాడర్ కు శ్రీరామ్ దిశా నిర్దేశ్యం చేశారు. ఇక నుంచి పార్టీ మరింత బలోపేతం అయ్యే



విధంగా మనం పని చేద్దామని పిలుపునిచ్చారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మనపై బాధ్యత ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలకు మనం అందించాల్సింది ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడిబొడ్డున పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ధర్మవరం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతమని.. పార్టీ ఎంత కష్టంలో ఉన్నా.. కార్యకర్తలు సైనికులుగా పని చేశారన్నారు. ముఖ్యంగా 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక్కడ పార్టీ చాలా సంక్షోభాన్ని చూసిందని.. మీ అందరి సహకారంతో మళ్లీ ఇక్కడ పూర్వ వైభవం తెచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒ?క్క కార్యకర్తని, నాయకున్ని మర్చిపోమని.. ప్రతి ఒక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# రెల్లీస్ కాలనీలో ప్రమాదకర గోడను తొలగిస్తాం

◆ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడి

◆ 19వ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన



విజయవాడ (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గ పరిధిలోని రెల్లీస్ కాలనీలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ లబ్బీపేట పోలీస్ క్వార్టర్స్‌లోని రామాలయం పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బుధవారం ఉదయం పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... పోలీస్ కాలనీలో రెల్లీస్ కాలనీ పేరుతో చాలా మంది ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారన్నారు. ఆర్టీవో ఆఫీస్ వెనుక ఉన్న గోడ పక్కకు వరిగి ప్రమాదకరంగా ఉందని, ఆర్టీవో డీసీసీ వారితో మాట్లాడి సంయుక్తంగా పరిశీలించామన్నారు. అర్ అండ్ బీ వారితో మాట్లాడామని చెప్పారు. ఎలక్ట్రికల్ పోల్ లేకపోతే గోడ పడి ప్రమాదం జరిగేదన్నారు. గోడ పడితే ఎన్నో కుటుంబాలకు నష్టం జరుతుందన్నారు. ఈ సమస్య పరిష్కారం కావడానికి ప్రమాదకరంగా ఉన్న గోడను తొలగించి మరో గోడను నిర్మాణం చేయడమేనని చెప్పారు. అక్కడ ఉన్న చెట్లను కూడా తొలగిస్తామని చెప్పారు. పోలీసు శాఖ, ఆర్టీవో, అర్‌అండ్ బీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ గోడను తొలగించి రెల్లీస్ కాలనీ వాసులకు భద్రత కల్పిస్తామని చెప్పారు. అందుకు రెల్లీస్ కాలనీ వాసులు కూడా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి పురేంద్ర, ఎస్. ఫిరోజ్, ఎం.డి హుస్సేన్, యుగంధర్, పగిడి నారాయణస్వామి, షేక్. కలాం, సగ్గుర్తి ప్రభాకర్, ఎం.డి. ఖలీల్, ధూపాటి శాంతకుమారి, పరిశపోగు విజయ్, దేవరాజుగట్టు కోటి తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కృషి

◆ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం) : రాజధాని అభివృద్ధిలో భాగంగా పల్నాడు జిల్లాలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అదృష్టంగా భావిస్తున్నామని, ఔటర్‌రింగ్ రోడ్డును అనుకుని ఉన్న పెదకూరపాడు, అమరావతి మండలాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో నియోజకవర్గానికి మౌలిక వసతులు సమకూరుతాయి. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో ఇతర రంగాల పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుంది. నూతన పరిశ్రమల స్థాపనతో నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఇచ్చిన మాట ప్రకారం పారిశ్రామికంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేలా లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు అధికారులు వేగంగా పని చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గంలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

# అర్చకుల జీతాల పెంపు హర్షణీయం

◆ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఈమని సూర్యనారాయణ



విజయవాడ: అర్చకుల జీతాలు పెంచుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఈమని సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో బ్రాహ్మణులు, అర్చకులకు అనుకూలంగా సముచిత నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. దేవాలయాల అర్చకులకు 5 వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచటం, 10 వేల రూపాయలు జీతం తీసుకునే అర్చకులకు ఇక నుంచి 15 వేలకు పెంచటం, నిరుద్యోగ వేద పండితులకు 3 వేలు నిరుద్యోగ భృతి కింద ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రతి దేవాలయంలో ఒక బ్రాహ్మణ బంధువుని పాలక మండలి సభ్యునిగా నియమించటం, హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చెయ్యడం వంటి మంచి నిర్ణయాలు తీసుకున్న సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న గొట్టిపాటి లక్ష్మి

◆ రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుడికి ప్రథమచికిత్స

దర్శి (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రథమచికిత్స అందజేశారు. బుధవారం దర్శి సాయినగర్‌కు చెందిన పి. చెన్నకేశవులు దర్శి - పోవతరం రహదారిపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. చెన్నకేవులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళు న్న గొట్టిపాటి లక్ష్మి వెంటనే స్పందించి బాధితుడు చెన్నకేవులకు రోడ్డుపైనే ప్రథమ చికిత్స అందజేశారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించడంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. గొట్టిపాటి లక్ష్మి స్పందించిన తీరుపట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# టమోటా రైతులకు సబ్సిడీ ఇవ్వండి

◆ పందిరి పద్ధతిలో సాగే టమోటా రైతులకు ప్రధాన పరిష్కారం

◆ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

◆ రేషన్ షాపుల్లో బఫర్‌ని జీరో చేయండి.. కలెక్టర్, జేసీకి ఎమ్మెల్యే వినతి

◆ లా అండ్ ఆర్డర్‌కు సహకారం: జిల్లా ఎస్పీతో సునీత భేటీ



రాప్తాడు (చైతన్యరథం): టమోటా రైతులను ఆదుకోవాలంటే.. పందిరి పద్ధతిలో సాగుచేయడమే ప్రధాన పరిష్కారమని... ఇందు కోసం ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను సునీత వారికి వివరించారు. ఇందులో ముఖ్యంగా టమోటా రైతులు ఎదుర్కొంటున్న అంశాల గురించి.. ప్రస్తావించారు. టమోటా ధరలు హెచ్చు తగ్గులు ఉండటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ఇందుకు పరిష్కారంగా నిపుణులు మూడు ప్రధానమైన సూచనలు చేస్తున్నట్టు చెప్పారు. మొదటిది సాహెూ వంటి రకాల విత్తనాన్ని సబ్సిడీపై అందించాలని.. అలాగే స్టేకింగ్ పద్ధతిలో టమోటా సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వాలన్నారు. మరోవైపు మల్చింగ్ షీట్‌పై కూడారాయితీలు పెంచాలన్నారు. సాహెూ వంటి రకాలకు ఢిల్లీ, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉందన్నారు. కర్రల పద్ధతిలో టమోటా సాగు చేస్తే.. ఆరు నెలల పాటు పంట కాలం ఉంటుందని.. ధరలు హెచ్చు తగ్గులు ఉన్నా... రైతులు తట్టుకుంటారన్నారు. కర్రలు, దారం సబ్సిడీపై ఇస్తే.. టమోటా రైతులకు చాలా వరకు పరిష్కారం చూపినట్టువుతుందన్నారు. మరోవైపు గత వైసీపీ పాలనలో రేషన్ డీలర్లు బఫర్‌ని ఎక్కువగా చూపడం వలన.. ప్రస్తుతం తక్కువ రేషన్ డీలర్లకు అందుతోందన్నారు. దీని వలన పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. 70 నుంచి 90క్వింటాళ్ల వరకు కోత పడటం వలన పేదలకు రేషన్ అందడం లేదన్నారు. అందుకే బఫర్ ని జీరో చేసి బియ్యాన్ని డీలర్లకు ఇవ్వాలన్నారు. గతంలో జరిగిన రేషన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాప్తాడు సమీపంలో పరిశ్రమలు నెలకొల్పదానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వచ్చిన జాకీ లాంటి పరిశ్రమలను అప్పటి నాయకులు కమీషన్ల కోసం వెళ్లగొట్టారన్నారు. ఇప్పుడు పరిశ్రమలు తీసుకొచ్చి.. ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు అనంతపురం, రాప్తాడు, ఆత్మకూరు మండలాల త్రాగునీటి పథకం పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయారన్నారు. బిల్లులు త్వరితగతిన చెల్లించి.. పథకం పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా అన్ని అంశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి.. పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు.

# 1 నుండి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లికానుక

◆ టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వెల్లడి

◆ జగ్గంపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

◆ హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సెప్టెంబరు ఒకటో తేదీ నుండి ఆడపిల్ల పెళ్లికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. స్థానిక పరిణయ ఫంక్షన్ హాలులో బుధవారం జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, సెప్టెంబరు ఒకటో తేదీ నుండి ఆడపిల్ల పెళ్లికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఇందుకోసం ప్రతి మండలంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి ఎంపిక చేస్తామని, 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఎనిమిది నెలల కాలంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి కార్యక్రమాలకు 300 కోట్ల రూపాయల అంచనాలను ముఖ్యమంత్రికి అందించామని, వాటి మంజూరుకు కొద్ది కాలం పడుతుందన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్లికానుక, మెగా డీఎస్సీ వంటి కార్యక్రమాలు కూడా చేపడతామని, గోకులం షెడ్లు నియోజవర్గానికి ఎక్కువగా తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగులకు అక్టోబర్ రెండో తేదీన వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, తోట రవి, పరిమి బాబు, కుంచె రాజా, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వీరంరెడ్డి కాశిబాబు, కన్నబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కందుల చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువత అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని మోదీకి విశేష ఆదరణ

## సెప్టెంబర్ 22న 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం - 24 వేల మంది ప్రవాస భారతీయుల పేర్లు నమోదు



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉంది. ఈ విషయం మరోసారి రుజువైంది. అమెరికాలో సెప్టెంబర్ 22న 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది. ఈవెంట్‌కు అనూహ్య స్పందన వచ్చింది. దీని కోసం ఇప్పటికే 24 వేల మంది ప్రవాస భారతీయులు పేర్లు నమోదు చేసుకున్నట్లుగా ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ తెలిపింది. ఈ వేదిక సామర్థ్యం 15 వేలు మాత్రమే. భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి 42 రాష్ట్రాల నుంచి భారతీయ అమెరికన్లు హాజరవుతారని అంచనా వేశారు.

"అనుకున్నదానికంటే ఎక్కువ మంది ఈవెంట్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఈ కార్యక్రమం భారత-అమెరికన్ కమ్యూనిటీకి ఎంతో ముఖ్యమైనది. దీనిని విజయవంతంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం" అని నిర్వాహకులు తెలిపారు. ఇందులో మోదీ ప్రసంగంతో పాటు వివిధ భారతీయ-అమెరికన్ల సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. మరోవైపు ఐరాస జారీ చేసిన తాత్కాలిక స్పీకర్ల జాబితా ప్రకారం సెప్టెంబర్ 26న ఇక్కడ జరిగే అత్యున్నత స్థాయి యూఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

కాగా తొలిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 2014లో మోదీ న్యూయార్క్‌లో జరిగిన భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు. ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019లో టెక్సాస్, హ్యూస్టన్‌లో ఎన్ఆర్‌జి స్టేడియంలో -జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మోదీ విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి వారు ఆయన మీద అభిమానాన్ని పలు రకాలుగా చాటుకుంటారు. ఇటీవల మోదీ రష్యాను సందర్శించినప్పుడు అక్కడి భారతీయులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు



ఉక్రెయిన్ దళాలు ఆగస్టు 6 నుంచి కుర్స్క్‌లో 100 స్థావరాలను స్వాధీనం చేసుకున్నాయని కీవ్ టాప్ మిలిటరీ కమాండర్ ఇన్ చీఫ్ ఒలెక్సాండర్ సిర్స్కీ తెలిపారు. 594 మంది రష్యన్ యుద్ధ ఖైదీలను అదుపులోకి తీసుకున్నామన్నారు. రష్యన్ దళాలను, ఆయుధాలను మరింతగా దెబ్బ తీయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. దీంతో ఉక్రెయిన్ సైనికులను కట్టడి చేయడానికి రష్యా 30 వేల మంది భద్రతా సిబ్బందిని చుట్టుపక్కల ప్రాంతాల్లో మోహరించింది.

తాజాగా ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై డ్రోన్లు, క్షిపణులతో రష్యా విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజధాని కీవ్ పరిసర ప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగింది. ఈ దాడుల్లో 81 డ్రోన్లతోపాటు క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులను తమ దేశంపైకి రష్యా ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. ఈ దాడుల్లో ఒక హోటల్, కొన్ని నివాస భవనాలు, కీలక మౌలిక వసతులు దెబ్బతిన్నాయి.

చర్చల ద్వారా మాత్రమే యుద్ధం ముగుస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధం ముగింపు కోసం కావాల్సిన ప్రణాళిక తన వద్ద ఉందని, ఆ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు సమర్పిస్తానని వెల్లడించారు.

ఇటీవల రష్యాలోని సరిహద్దు ప్రాంతమైన బెల్గొరోద్‌లో రాకిటోన్ గ్రామంపై ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు. దీంతో సోమవారం రష్యా భీకర దాడులకు పాల్పడింది. కీవ్‌పైకి డ్రోన్లు, క్రూయిజ్, హైపర్సోనిక్ క్షిపణులు దూసుకొచ్చాయి. వీటన్నింటినీ తమ గగనతల రక్షణ వ్యవస్థలు నేలకూల్చాయని అధికారులు తెలిపారు. అయితే, వాటి శకలాలు పడటం వల్ల.. నగర శివార్లలోని అడవుల్లో మంటలు చెలరేగాయన్నారు. పదుల సంఖ్యలో భవనాలు ధ్వంసమయ్యాయి. అందుకు ప్రతీకారంగా రష్యాలోని పలు ప్రాంతాలపై పెద్ద సంఖ్యలో డ్రోన్లతో ఉక్రెయిన్ బలగాలు విరుచుకుపడ్డాయి. దాడుల్లో ఏడుగురు మరణించినట్లు పేర్కొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో టీవీ జర్నలిస్ట్ మృతి



ఢాకా: బంగ్లాదేశ్‌కు చెందిన టీవీ జర్నలిస్ట్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం బంగ్లాదేశ్‌లోని ఘాజీ (బెంగాలీ) టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు సారా రహనుమా మృతి చెందారు. ఢాకాలోని హాతిరీల్ సరస్సులో ఆమె మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ఢాకా మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్టు పోలీసులు పేర్కొన్నారు. అయితే ఆమెది ఆత్మహత్యా లేక హత్యా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

తన మరణానికి ముందు మంగళవారం రాత్రి సారా తన ఫేస్‌బుక్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. అందులో "నీలాంటి స్నేహితుడు ఉన్నందుకు ఆనందంగా ఉంది. దేవుడు నిన్ను ఎప్పటికీ చల్లగా చూస్తాడు. త్వరలో నువ్వు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటావని ఆశిస్తున్నాను. మనం మన జీవితం కోసం ఎన్నో ప్లాన్ చేసుకున్నాము. కానీ వాటిని నేను నెరవేర్చలేక పోతున్నందుకు నన్ను క్షమించు" అంటూ రాసుకొచ్చారు. మరో పోస్ట్లో "చావుతో సమానమైన జీవితాన్ని గడపడం కంటే మరణించడం ఉత్తమం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో హోరాహోరీ ప్రచారం

### రిపబ్లికన్ వర్సెస్ డెమొక్రటిక్



అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం హొరాహొరీగా సాగుతోంది. రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థులు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 10న అధ్యక్ష అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ మధ్య జరగబోయే డిబేట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ డిబేట్ అంశమై డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌తో డిబేట్ కోసం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. అలాగే ఈ భేటీకి సంబంధించిన నిర్దిష్ట షరతులు, నియమాలను ట్రంప్ తెలిపారు.

"కామ్రేడ్ కమలా హారిస్‌తో సెప్టెంబర్ 10న ఫిలడెల్ఫియాలో జరిగే డిబేట్ కోసం నేను రాడికల్ లెఫ్ట్ డెమొక్రాట్‌లతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాను. ఏబీసీ ఫేక్ న్యూస్‌లో ఈ డిబేట్ ప్రసారమవుతుంది. కాకపోతే అది అత్యంత అన్యాయమైన వార్తా సంస్థ" అని తన సోషల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ఈ డిబేట్ విషయంలో ట్రంప్‌నకు అనేక అభ్యంతరాలు ఉన్నాయని, కనుక దానిని రద్దు చేసుకునే అవకాశముందని ఇంతకు ముందు వార్తలు వచ్చాయి. కానీ తాజాగా ఆయన కమలా హారిస్‌తో చర్చకు అంగీకరించడం గమనార్హం.

జూన్ 27న సీఎన్ఎన్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో జరిగిన డిబేట్‌లో పాటించిన నియమాలను అనుసరించడానికి తాను, కమలా హారిస్ ఒప్పందానికి వచ్చినట్లు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇందులో ప్రత్యక్ష ప్రేక్షకులు ఉండరని వెల్లడించారు. అభ్యర్థులు మాట్లాడనప్పుడు మైక్రోఫోన్లు మ్యూట్ చేసి ఉంటాయని తెలిపారు.



"చివరిసారిగా సీఎన్ఎన్ డిబేట్‌లో అనుసరించిన నిబంధనలే ఇందులోనూ ఉంటాయి. అయితే ఈ నిబంధనలు అధ్యక్షుడు జో బైడెన్‌కు మినహా అందరికీ బాగా అనిపించాయి. డిబేట్‌లో అభ్యర్థులు నిలబడి మాట్లాడుతారు. అభ్యర్థులు నోట్స్ లేదా షీట్లు తీసుకురావటం ఉండదు. ఇక ఈ డిబేట్ న్యాయమైన చర్చగా ఉంటుందని, ఏ పక్షానికీ ముందుగానే ప్రశ్నలు ఇవ్వటం జరగదని ఏబీసీ మాకు హామీ ఇచ్చింది. సెప్టెంబర్ 4న ఫాక్స్ న్యూస్ డిబేట్‌కు కమల హారిస్ అంగీకరించ లేదు. ఆమె మనసు మార్చుకుంటే అదేరోజు డిబేట్ చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## జపాన్‌లో బియ్యం కొరత..

### సూపర్ మార్కెట్లలో నో స్టాక్ బోర్డులు

- భారీ భూకంపం హెచ్చరికల నేపథ్యంలో ఇంట్లో స్టాక్ పెట్టుకుంటున్న జనం
- ఈసారి నీటి కొరత కారణంగా తగ్గిన వరి ఉత్పత్తి
- సెప్టెంబర్ నెలాఖరుకు పంట చేతికి వస్తుందని మంత్రి వివరణ



ఓవైపు భారీ భూకంప హెచ్చరిక.. మరోవైపు విరుచుకుపడుతున్న తుపాన్లతో జపాన్ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. నిత్యావసర వస్తువులను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే జపాన్‌లో బియ్యానికి కొరత ఏర్పడింది. ఏ సూపర్ మార్కెట్లో చూసినా నో స్టాక్ బోర్డ్ లే దర్శనమిస్తున్నాయి. రోజువారీగా తెప్పించిన బియ్యం స్టాక్ మధ్యాహ్నానికే ఖాళీ అవుతోంది. మార్కెట్లో బియ్యం కొరత ఏర్పడిందనే వార్తలతో జపాన్ వాసులు ఆందోళనలతో సూపర్ మార్కెట్లకు పోటెత్తుతున్నారు. బియ్యం కోసం క్యూ కడుతున్నారు. ఈ పరిస్థితుల్లో సూపర్ మార్కెట్లు, షాపుల యజమానులు బియ్యం కొనుగోలుపై రేషన్ విధించారు. ఒక కుటుంబానికి రోజుకు ఒక రైస్ బ్యాగ్ మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకున్నారు.

### ఎందుకీ పరిస్థితి..?

ఈ ఏడాది జపాన్ లో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో సరిపడా నీరు లేక వరి సాగు తగ్గిపోయింది. ఉత్పత్తి తగ్గడంతో మార్కెట్లో సహజంగానే బియ్యం కొరత ఏర్పడింది. దీనికి తోడు ఇటీవలి వరుస భూకంపాల నేపథ్యంలో భారీ భూకంపం రానుందని సైంటిస్టులు హెచ్చరించారు. దీంతో ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. మరోవైపు తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. వీటన్నింటి ఫలితంగా నిత్యావసర వస్తువులకు డిమాండ్ ఏర్పడింది. బియ్యం సహా ఇతరత్రా రోజువారీ అవసరాల కోసం పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి ఇంట్లో స్టాక్ పెట్టుకుంటున్నారు. ప్రజల ముందుజాగ్రత్త చర్యల కారణంగా మార్కెట్లో బియ్యానికి కొరత మరింత పెరిగింది.

### ప్రభుత్వం ఏమంటోంది..?

మార్కెట్లో బియ్యం కొరత తాత్కాలికమేనని జపాన్ వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సూచించింది. పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని, అలా చేయొద్దని విజ్ఞప్తి చేసింది. వరి సాగు విస్తీర్ణం గతంలో కంటే పెరిగిందని, వచ్చే నెలాఖరు నాటికి మార్కెట్లోకి పంట కోతకు వస్తుందని పేర్కొంది. కొత్త బియ్యం అందుబాటులోకి వస్తే బియ్యం కొరత తీరుతుందని వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు.